ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 18-10-2025 పేజీలు : 12

వరంగల్ : కాంగ్రెస్‌లో డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ నెలకొంది. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ పెట్టిన కొత్త నిబంధనలు పాత కాపులకు షాక్ ఇచ్చింది. మళ్లీ పార్టీ పగ్గాలు చేపట్టాలని భావిస్తున్న నేతలకు అధిష్ఠానం ఝలక్ ఇచ్చింది. ఐదేళ్ల పార్టీ సభ్యత్వం కూడా మరికొందరికి నిరాశ పరిచింది. దీంతో పార్టీలో సీనియర్‌లు, యువ నేతలు డీసీసీ రేసులోకి వస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లో ఏఐసీసీ పరిశీలకుడు డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే హనుమకొండలో డీసీసీ ప్రెసిడెంట్ పదవికి గట్టి పోటీ ఉండగా, మిగతా జిల్లాల్లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. కులాల సమీకరణలో డీసీసీ పగ్గాలు ఎవరికి దక్కుతాయో అనే ఉత్కంఠ కాంగ్రెస్ శ్రేణుల్లో నెలకొంది. రెండు పర్యాయాలు డీసీసీ అధ్యక్షులుగా పని చేస్తున్నవారు.. మూడోసారి అధ్యక్ష పదవికి అవకాశం లేదని మీనాక్షినటరాజన్ తేల్చి చెప్పడంతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎ మ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతారనే చర్చకు బ్రేక్ పడింది. హనుమకొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశరెడ్డి, కేఆర్.నాగరాజు తదితరులు నాయిని మ రోసారి కొనసాగించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చే శారు. సీఎం వరంగల్ పర్యటనలో ఇదే అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించగా, పార్టీ నిబంధనలు మా ర్చటం కుదరదని కుండబద్దలు కొట్టినట్లుగా స మాచారం.

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు పోటాపోటీ
- నాయిని తప్పుకోవడంతో హనుమకొండ అధ్యక్ష పీఠంపై ఉత్కంఠ
- ఇనుగాల, మార్య, పింగిళి, దొమ్మాటితో పాటు పలువురి పేర్లు
- వరంగల్ జిల్లా అధ్యక్ష పదవిపై పలువురు నేతల కన్ను
- ములుగులో తెరపైకి గొల్లపల్లి.. తనకే కావాలంటున్న రాంరెడ్డి
- భూపాలపల్లి, మహబూబాబాద్‌లోనూ డీసీసీ కుర్చీపై పలువురి నజర్



# డీసీసీ పదవి.. నేతల కన్ను

# ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నర్సంపేట/ప్రజాజ్యోతి:
ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి, కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు.కేజీబీవీ లో విద్యార్థుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన తలుపులు,ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మత్తులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు.



మిగతా 10లో...

# కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తాం

-అభివృద్ధి కోసంరూ 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు
-ఆలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం -జిల్లాకే తలమానికంగా కోటగుళ్ల ను నిలుపుతాం
-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
-రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి సందర్శన

8 లో..



## అరుణ ఫర్టిలైజర్స్ సందర్శించిన ఎన్ ఎఫ్ ఎల్ ప్రతినిధులు



**పరకాల, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణంలో శుక్రవారం అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్, షాపును ఎన్ ఎఫ్ ఎల్ ఎరువుల కంపెనీ ప్రతినిధులు ఆర్ఎం వంశీకృష్ణ, సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ పరిశీలించారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకి యూరియాని సమృద్ధిగా పంపిణీ చేస్తున్న ఎన్ ఎఫ్ ఎల్ కంపెనీ ప్రతినిధులను రైతులు మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించి రైతులకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## నూతన ఎంపీడీఓకు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది



**నడికూడ,అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):**
నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా పూర్తి బాధ్యతలు స్వీకరించిన రామ రామకృష్ణను శాలువాతో స్వాగతం పలికి అంబేద్కర్ చిత్ర పటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపిన కార్యాలయ సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఏఎ్ ఉదయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సరోజన, ఈసీ రజినీకాంత్ ,పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, నర్సింగం, కార్యాలయ సహాయకులు గోవింద్ నవీన్ కుమార్, దొంతుల రాజేందర్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రకాష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సంత ఆలయ భూమే

**పరకాల, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):**
ప్రముఖ శైవక్షేత్రం శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానమునకు సంక్రమించిన స్థలము దేవస్థానమునకు ప్రక్కనే సర్వేనెంబరు 991, 4 ఎకరముల 11 గుంటల స్థలం ఉంది.ఈ స్థలాన్ని అర్చకులు, భక్తులు, నాయకులు దేవాదాయశాఖ కలిసి 1982 నుండి ఉన్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించిగా రికార్డులను పరిశీలించి గత 6 నెలల క్రితం అప్పటి వరకు జరిగిన వాదోపవాదములను పునః పరిశీలించి న్యాయం వెలువరించాలని అడిషనల్ కలెక్టర్ హనుమకొండని ఆదేశించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ హనుమకొండ పలు దఫాలుగా విచారణ జరిపి రికార్డులన్నింటినీ పరిశీలించి ఈ స్థల%శీ% శ్రీకుంకుమేశ్వర స్వామి వారిదేనని తీర్పు ఇవ్వడము జరిగింది. 2006 నుండి పరకాల మున్సిపాలిటీ వారు దేవస్థానము వారి నుండి స్థలాన్ని లీజు తీసుకొని పశువుల సంత నిర్వహిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవస్థానం చైర్మన్ వ్యవహరించిన గందే వెంకటేశ్వర్లు కుంకుమేశ్వర స్వామికి సంబంధించిన నాలుగు ఎకరాల భూ వ్యవహారంపై పలుసార్లు ప్రస్తావిస్తూ దేవదాయ శాఖకి ఫిర్యాదులు అందిస్తూ దేవస్థానం భూమిలో పరకాల మున్సిపాలిటీ వారు టెండర్ల ద్వారా పశువుల సంతను నడుపు విషయం గురించి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఎట్టకేలకు కుంకుమేశ్వర స్వామి దేవస్థానంకు చెందినదిగా తీర్పు రావడంతో పరకాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి, ఎమ్మార్పీఎస్ డిమాండ్

**శాయంపేట సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :**
చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసే కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి అంబేద్కర్ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం ఎస్ వి జిల్లా నాయకులు ముక్కెర ముఖేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ గారి స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేద అని ప్రశ్నించారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని అన్నారు.ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అదేవిధంగా ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత




రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈదాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అరికిల దేవయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తుడుం వెంకటేష్ మాదిగ, మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ, మరపల్లి చిరంజీవి మాదిగ మామిడి కుమార్ మాదిగమామిడి తిరుపతి మాదిగ పోతుగంటి సాంబరాజుమామిడి శ్రీనివాస్ మాదిగ పోతుగంటి తిరుపతి మాదిగ మామిడి కుమారస్వామి మాదిగ జలుగూరి మహేష్ మాదిగ,సామల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## “బి సి బందును విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి**

**పరకాల,అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):**
బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18న జరుగనున్న తెలంగాణ బంద్‌కు మద్దతుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బందుకు మద్దతు ఇస్తున్నట్లు బిఆర్ఎస్ పరకాల మండలం అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు దుంపెటి



నాగరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “బీసీలకు 42% రిజర్వేషన్ అమలే మా ధ్యేయం. ఇది న్యాయపరమైన హక్కు. అందరూ భిన్నభిన్న వర్గాలు కలిసి ముందుకు రావాలి” అని నేతలు పిలుపునిచ్చారు.బంద్‌ను విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, కుల సంఘాల నేతలు, బీసీ యువత పాల్గొనాలని వారు కోరారు.

## ధాన్యం కొనుగోల్లో స్కాంలో మరో నిందితురాలు అరెస్ట్

**శాయంపేట సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :**
ఈ ఏడాది రబీ పంట సీజన్ లో ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రాల్లో జరిగిన భారీ స్కాం లో శాయంపేట పోలీస్ స్టేషన్లో కేసు క్రైమ్ నెంబర్ 196 /2025 లోని నిందితులలో మరో నిందితురాలిని శు క్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట, కాట్రపెల్లి, కొనుగోలు కేంద్రాల్లో జరిగిన ఒక కోటి 86 లక్షల



పైచిలుకు భారీ స్కాం విషయంలో కొందరుపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో శాయంపేట ఐకెపి సెంటర్ ఇన్చార్జి అయిన బాలభద్ర హైమావతి ని అరెస్టు చేసి ఆమె వద్ద నకిలీ ఎంట్రీలు చేయడానికి ఉపయోగించిన టాబు ట్యాబు ట్యాబ్ వరి ధాన్యం టోకెన్ బుక్కు, సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకున్నట్టు తెలిపారు.

## నేటి బంద్ కి బీజేపీ సంపూర్ణ మద్దతు

**పగడాల కాళీ ప్రసాద్ రావు**

**పరకాల, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):**
బంద్ ఫర్ జస్టిస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పరకాల బీసీ జాక్ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరింగి



సంతోష్ కుమార్, ఆముదాల మల్లేశం గౌడ్, సిపిఐ సాంబయ్య, పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, బెజ్జంకి పూర్ణ చారి, మార్త రాజ భద్రయ్య ,ఆకుల రాజేందర్, ఆకుల శ్రీధర్,ఆకుల రాంబాబు, గోపీనాథ్, రంజిత్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భర్త వేధింపులు తాలలేకనే హత్య

-పెద్దపెండ్యాల ఘటనపై వివరాలు వెల్లడించిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



**ఎల్కతుర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** మద్యం తాగి వచ్చి భర్త చేసే వేధింపులు తట్టుకోలేకనే భర్తను చున్నీ తో ఉరి వేసి హత్య చేసినట్లు భార్య అంగీకరించందని కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో జరిగిన హత్య కేసు వివరాలను శుక్రవారం ధర్మసాగర్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి వివరించారు. పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు అశోక్ (35) అనే వ్యక్తి చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన యాదలక్ష్మి అనే మహిళను 2013లో ప్రేమ వివాహము చేసుకున్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉండగా ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. కాగా భర్త అశోక్ టీ హోటల్లో పని చేస్తూ భార్య పై అనుమానంతో వేధింపులకు గురి చేసేవాడు. గురువారం మద్యం తాగి వచ్చి భార్యతో గొడువపడ్డాడు. వేధింపులు తట్టుకోలేక భార్య ఆయిన యాదలక్ష్మి భర్త మద్యం మత్తులో ఉండగానే చంపాలని ప్రణాళిక వేసి చున్నీతో మెడకు ఉరివేసి చంపినట్లు తెలిపారు. కాగా పరారీ లో ఉన్న యాదలక్ష్మి శుక్రవారం రాంపూర్ శివారు లోని కపిల్ వెంచర్ పరిసరాలలో తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కాగా అశోక్ మృతదేహానికి పోస్ట్ మార్టం జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. యాదలక్ష్మి ని కోర్టు ముందు హాజరుపర్చనున్నట్లు తెలిపారు. కాగా తల్లిదండ్రులకు దూరమైన నలుగురు పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారికి అప్పగించనున్నట్లు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ రావు, ఎస్సై లు జానీ పాషా, నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం

చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్ పాల్గొని మాట్లాడారు





**హన్మకొండ 17 అక్టోబర్ (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు రంగశాయి పేట లోని, మహిళా స్వశక్తి భవన్, వరంగల్ లో పేదరిక నిర్మూలన అంశంపై, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ పాల్గొని మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో మహిళలు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. నిరక్షరాస్యత, నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోక పోవడం వల్లనే పేదరికం పెరుగుతుంది అని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడదానికి స్వయం ఉపాధి పథకాలను అనుసరించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలపడి మహిళా సాధికారతకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ దామోదర్, కాకతీయ సేవా సమితి ప్రెసిడెంట్ మండల నరసింహ రాములు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మల్లారెడ్డి, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ కుమారి, కరుణాకర్, కేడల పద్మ, జగ్గారావు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, పూర్ణచందర్, వీరస్వామి, సత్యనారాయణ వివిధ మహిళా సంఘాల గ్రూపులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు చేస్తున్నాం అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల మహిళా పాల డైరీ పై అధికారులు మరియు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ కార్యవర్గ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకున్నాము అని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. డైరీలో సభ్యుల సంఖ్య పెరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

# బిసి జేఏసీ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు



**శాయంపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:** శనివారం బిసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బందుకు అన్ని వర్గాల ప్రజలు, పాఠశాలలు, కాలేజీలు పెట్రోల్ బంకులు, ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాల ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# శబరిమల పాదయాత్ర ప్రారంభం



**భీమదేవరపల్లి: అక్టోబర్ 17 ,(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో శుక్రవారం మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని ముల్కనూర్ గ్రామానికి చెందిన గురుస్వామి అప్పని నటరాజ్ నేతృత్వంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పయనమయ్యారు. యాత్ర ప్రారంభానికి ముందు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అర్చకుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం గంటారావాలు, స్వామి శరణం ఘోషల మధ్య భక్తులు పాదయాత్రను ఆరంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి నటరాజ్ మాట్లాడుతూ, "ఇది నాకు 19వ మాలధారణ, అలాగే నాలుగోసారి పాదయాత్ర చేయడం జరుగుతోంది. ప్రతి సారి అయ్యప్ప స్వామి కరుణతో భక్తులందరితో కలిసి ఈ యాత్ర చేయడం నా అదృష్టం అని చెప్పారు. భక్తి మార్గంలో కష్టసుఖాలను తట్టుకుని స్వామి సన్నిధికి చేరుకోవడమే లక్ష్యమని తెలిపారు. కొత్తకొండ నుండి బయలుదేరిన ఈ మహా పాదయాత్ర, సిద్దిపేట పట్టణంలో అఖిల భారత అయ్యప్ప శబరిమల మహా పాదయాత్ర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో కలిసి కొనసాగనుంది. అనంతరం శంషాబాద్, వర్ధకుండ, చిన్నమన్నూరు ప్రాంతాల మీదుగా పయనిస్తూ నవంబర్ 27న కేరళ రాష్ట్రంలోని పవిత్ర శబరిమల అయ్యప్ప ఆలయానికి చేరుకుంటానని తెలిపారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ ను పరామర్శించిన ప్రముఖులు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుడు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య పరమపదించగా వారి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, బి ఆర్ ఎస్ నాయకులు కొడగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయంలో సి.పి.ఆర్ పై అవగాహన

**భీమదేవరపల్లి: అక్టోబర్ 17 , (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రహ్మాన్, డాక్టర్ రుబీనా మాట్లాడుతూ, సి.పి.ఆర్ చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడగలం. ప్రతి ఒక్కరూ ఈ పద్ధతిని నేర్చుకోవడం అత్యంత అవసరం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది చేరుకునేలోపు ఈ విధానం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సిబ్బందికి అత్యవసర సేవలపై స్పష్టతతో పాటు సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేర్చుకున్న ప్రతి చెయ్యి, ఒక ప్రాణానికి రక్షణ" అనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఎంపిఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## తహసిల్దార్ కు వినతిపత్రం

**భీమదేవరపల్లి : అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):** మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని నిరసిస్తూ మండల తాసిల్దార్ రాజేష్ కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోవినతిపత్రం ందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ అక్టోబర్ 7 న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై కోర్టు సమావేశం సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసరడం అనాగరిక చర్య అని అన్నారు. దళిత వర్గానికి చెందిన గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా అవతరించడం కొన్ని ఆధిపత్య శక్తులకు జీర్ణించుకోలేక పోవడం వలన ఈ ఘటన చోటుచేసుకున్నదని అన్నారు. దాడికి పాల్పడ్డ వ్యక్తిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, ఘటనపై రిటైర్డు న్యాయమూర్తుల ఆధ్వర్యంలో సమగ్రమైన దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాడుగుల అశోక్ , పాపక్క, వేల్పుల రాధ, పెంద్యాల కుమారస్వామి, రంగు సంపత్, నాగిండ్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బందుకు టిపీటిఎఫ్ మద్దతు

**శాయంపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి :** బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,బీసీ సంఘాలు పిలుపు మేరకు స్పందిస్తూ, ఈనెల 18 న జరిగే బీసీ జేఏసీ బంద్ కు రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు,తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం, హ న ు మ ు కొ ం డ , వరంగల్,భూపాలపల్లి, ములుగు, జనగామ, మహబూబాబాద్ కమిటీ జిల్లా టిపీటిఎఫ్ లు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ ను జయప్రదం చేయాలని ,ఆ దిశగా బీసీ ఎస్సీ ,ఎస్టీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలకు, పూర్తి స్థాయి బంద్ కు సంపూర్ణ మద్దతిచ్చి రాష్ట్ర వ్యాప్త బిసి బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ బంద్ కు ప్రైవేట్, ప్రభుత్వ విద్యా సంస్థలు,యాజమాన్యాలు పాఠశాలలకు సెలవు ప్రకటించి స్వచ్ఛందంగ పాల్గొని, బంద్ కు సహకరించాలని ప్రతీ ఒక్క ప్రైవేట్ ఉపాధ్యాయులు క్రియా శీలకంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాల అధ్యక్షులు, చాంద్ పాషా,బండి తిరుపతి, యాకుబ్ పాషా, మధుసూదన్,జిల్లా కమిటీ సభ్యులు, అశోక్, అనిల్, సల్మాన్,కృష్ణా రెడ్డి,పవన్, సూర్య చంద్ర, స్రవంతి,మజర్, తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ



**ఎల్కతుర్తి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. శు క్రవారం రోజున ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎల్కతుర్తి మండలం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం , ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో జరగగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ పాల్గొనగా ఈ సందర్భంగా మాట్లాడుతూ జస్టిస్ బిఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ..? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో .?? సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని ఎల్కతుర్తి మండల తహశీల్దార్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కో ఇంచార్జ్ బొంకూరి కార్తీక్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు యేల్తూరి సురేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏల్తూరి వినయ్ మాదిగ చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ రాజేందర్ నవీన్ రమేష్ శ్రీకాంత్ బన్నీ బాబ్లు పవన్ టిల్లు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బివారసత్వ భూమి కబ్జా కు యత్నం

**-60 ఏళ్లుగా ఇదే ఇంటి స్థలంలో నివసిస్తున్నాం**

**-విలేకరుల సమావేశంలో భూ యజమాని రావుల వెంకట్ రెడ్డి**



**ఎల్కతుర్తి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** మా పూర్వీకుల నుండి నాకు వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని కొంతమంది కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రావుల వెంకట్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం వెంకట్ రెడ్డి ఆయన ఇంటి స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంకట్ రెడ్డి తండ్రి అయిన రావుల భుజంగరెడ్డి 1969లోనే ఇంటి స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పటి నుండి ఇదే స్థలంలో ఇంటిని నిర్మించుకుని నివసిస్తున్నట్లు చెప్పారు. మా ఇంటి స్థలం నాకు వారసత్వంగా వచ్చిందని, ఇక్కడ ఉన్న పాత ఇంటిని కూల్చి నూతన గృహం నిర్మించుకునేందుకు స్థలాన్ని సిద్ధం చేసుకోగా ఈ మధ్య నే రావుల సుధీర్ రెడ్డి, రావుల నీరజ్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు అత్యాశ తో, మా ఇంటి స్థలం పై కన్నేసి అడుపడుతున్నట్లు పేర్కొన్నారు. మా ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ రౌడీ షీటర్లను తీసుకొచ్చి భూ కబ్జా కు ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. కాగా మా పూర్వీకుల నుండి నాకు వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలం భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని, మాకు న్యాయం చేయాలని రావుల వెంకట్ రెడ్డి కోరారు.

## పత్రికా స్వేచ్ఛపై రాజకీయ కక్ష్యసాధింపు చర్యలు తగవు



**దేవరుప్పుల 17, అక్టోబర్ (ప్రజాజ్యోతి):-**
ప్రజాస్వామ్య మనుగడ కోసం నిత్యం పాటుపడే పత్రికా స్వేచ్ఛపై పాలక వర్గాల రాజకీయ కక్ష్యసాధింపుల చర్యలు తగవని ప్రతిపక్షాల మండల నేతలు సింగారపు రమేష్, బిల్లా తిరుపతిరెడ్డి, తీగల దయాకర్, పడమటింటిన నర్సింహ్మా విమర్శించారు. శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై ఎపీ ప్రభుత్వం అక్రమ కేసుల బనాయించే చర్యలను ఖండించారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి బేషరతుగా సత్వరమే కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్రిక ఆవిర్భావం నుంచి నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన నిలుస్తూ తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సాక్షి దినపత్రిక నేటికి అన్ని వర్గాల ప్రజా సమస్యల సాధన కోసం బాసటగా నిలుస్తుందన్నారు. సాక్షి దిన పత్రికపై ఎపీ సీఎం చంద్రబాబు కుట్ర కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఈటూరి విజయ్‌కుమార్, నల్ల లక్ష్మీపతి, ఊడుగు సందీప్‌కుమార్, పత్తేపురం శేఖర్, సారయ్య, సోమేష్, గోవర్ధన్, బీఆర్ఎస్ వర్కింగ్ మండల ప్రెసిడెంటు రామ్‌సింగ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ్మా, బీఆర్ఎస్, సీపీఎం మండల నాయకులు గండిపెల్లి యాకయ్య. పైండ్ల రవి, పయ్యావుల బిక్షపతి, రాములు, సుంకరబోయిన యాదగిరి, రాజన్న, మోర్‌సింగ్, నల్ల శ్రీను, చింతకింది నగేష్ తదితరులు పాల్గొన్నారు.


## రంగయ్యపల్లి గ్రామంలో పోషమ్మ దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన

### చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 17:**
శుక్రవారం రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామంలో రేగొండ సిజిఎఫ్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయముతో పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రం సత్యనారాయణ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని అని అన్నారు.ఇప్పటికే రంగయ్య పల్లి గ్రామంలో కాటమయ్య గుడికి నిధులు మంజూరు చేశామని,అలాగే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు.రంగయ్యపల్లి గ్రామం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య,భూపాలపల్లి వ్యవసాయ స్టేట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య,పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు,ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్,మేకల బిక్షపతి, మండల నాయకులు పొనగంటి వీరబ్రహ్మం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల అధికారులు పాల్గొన్నారు.



## రామప్పలో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 2025 ముగింపు కార్యక్రమం



**వెంకటాపూర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**
వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 2025 ముగింపు కార్యక్రమం శుక్రవారం రామప్ప దేవాలయం ప్రాంగణంలో జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా మాజీ డిజిపి రతన్, డైరెక్టర్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియం తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ అర్జున్ రావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు.కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ ఏం.పాండురంగారావు,ట్రస్టీ శ్రీధర్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 క్యాంప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ..తనకు డైరెక్టర్ గా తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.దేశం లోని నలుమూలల నుండి వచ్చి శిక్షణ తీసుకున్న వాలంటీర్స్ కు ఇరాన్ నుండి వచ్చిన వాలంటీర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ డిజిటల్ యుగంలో చరిత్ర ఆర్కియాలజీ కన్జర్వేషన్, రిజర్వేషన్ వీటి మీద ఆసక్తి చూపి శిక్షణకు వచ్చినందుకు వారిని అభినందించారు.ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం డైరెక్టర్ గా అపాయింట్ అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని వివిధ చారిత్రక ప్రదేశాల్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలనే ఒక మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని, ప్రతి ఒక్క చారిత్రక ప్రదేశాలు అన్నిటిని కూడా అభివృద్ధి చెందడానికి గవర్నమెంట్ కు ప్రపోజల్స్ తయారు చేస్తున్నామని తెలిపారు. తర్వాత శిక్షణలో పాల్గొన్న వాలంటీర్స్ గత పది రోజుల్లో శిక్షణ తీసుకున్న వాటి మీద పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఇలాంటి హెరిటేజ్ క్యాంప్స్ మా కెరీర్ లో ఉపయోగపడతాయని, మిగతా వారికి చరిత్ర సంస్కృతి వాటి నిర్వహణ గురించి చెప్పడానికి వీలుంటుందని,ఇలాంటి అవకాశం ఇచ్చిన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ కు,యునెస్కో కు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ డిజిపి రతన్ మాట్లాడుతూ..నేను ఇక్కడి ప్రదేశంనుండే ఐపీఎస్ సెలెక్ట్ అయి రిటైర్ అయ్యాను. ఇక్కడ కాకతీయులు కట్టించిన దేవాలయాలు సరస్సులు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.వాటి గురించి మీరు ఇక్కడికి వరకు వచ్చి తెలుసుకొని ఈ కాకతీయుల కీర్తి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ప్రొఫెసర్ పాండురంగారావు కృషి చేశారని అన్నారు.తర్వాత వాలంటీర్స్ కు ఇలాంటి ట్రైనింగ్స్ యువతకి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.తర్వాత శ్రీధర్ రావు మాట్లాడుతూ..కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాం, యునెస్కోకు ఎలా అప్లై చేశాం,వాలంటీర్స్ అందర్నీ ఏ విధంగా సెలెక్ట్ చేశాం,ఈ పది రోజుల కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాం అనే విశేషాలు అన్నింటిని సవివరంగా తెలియజేశారు. ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ..వరసగా ఇది నాలుగవసారి వాళ్ళు హెరిటేజ్ వాలంటీర్ క్యాంపు ను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందని,ఎంతోమంది వాలంటీర్స్ కు కాకతీయుల చరిత్ర కళా సంపద వాటి పరిరక్షణ అవగాహనకార్యక్రమాలు ఈ శిక్షణలో అందజేశామన్నారు.డాక్టర్ సూర్య కిరణ్ మాట్లాడుతూ చారిత్రక ప్రదేశాలు వాటిని కాపాడుట తద్వారా పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందని చారిత్రక ప్రదేశాలు ఉంటే వాటిని పర్యాటక స్థలాలుగా మార్చడం ద్వారా ప్రజలు పర్యాటకులుగా వివిధ ప్రదేశాలను పర్యటిస్తున్నారు. తద్వారా సమాజంలో డైరెక్ట్ ఇన్ డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ పెంపొందుతుందని,ముఖ్యంగా యూత్ కు ఇలాంటి హెరిటేజ్ కన్జర్వేషన్, రిజర్వేషన్ గురించి తెలియజేయడం వల్ల భావితరాలకు ఈ చరిత్ర సంస్కృతిని వారసత్వంగా అందించవచ్చని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో దేశంలోని 13 రాష్ట్రాల నుండి అలాగే ఇరాన్ దేశం నుండి వాలంటీర్స్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న వాలంటీర్స్ కు కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ తరపున సర్టిఫికెట్స్,కాకతీయ హెరిటేజ్ సంబంధించిన కాపీ టేబుల్ బుక్స్ మేమంటోస్, కాకతీయులకు సంబంధించిన కీ చైన్స్,తెలంగాణ పిండి వంటలను వాలంటీర్స్ కుఅందజేశారు.వరల్డ్‌హెరిటేజ్‌ముగింపుకార్యక్రమంలోకాకతీయ వారిటేజ్‌ట్రస్ట్‌సిబ్బంది,పర్యాటకశాఖ సిబ్బంది,కేంద్ర ప్రభుత్వ శాఖ సిబ్బంది,దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి

**- బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం**

**- తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):**
బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18న జరుగనున్న తెలంగాణ బంద్‌కు మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె రవీందర్ పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం



రిజర్వేషన్ అమలే మా ధ్యేయం. తెలంగాణలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలు రాజ్యాధికారం చేపట్టడంలో మాత్రం వివక్షకు గురవుతున్నారని అన్నారు. బిసి బంద్‌ను విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, కుల సంఘాల నేతలు, బీసీ యువత పాల్గొనాలని వారు కోరారు.

## యువత స్వయం ఉపాధిని సృష్టించుకోవాలి

**-మందుల షాపు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 17:**
యువత స్వయం ఉపాధిని సృష్టించుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో బోయిని రాజు సంధ్య దంపతుల శ్రీ లక్ష్మీనరసింహ అనన్య మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ యువకులు కాలాన్ని వృధా చేయకుండా ఆయా రంగాలలో స్వయం ఉపాధిని సృష్టించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరసయ్య, కాంగ్రెస్ నాయకులు షబీర్,వెంకటస్వామి,నీరటి భద్రయ్య, ఉపేందర్, రఘుపతి, శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు నల్లబెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

## మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి



**నల్లబెల్లి/ అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, శనివారం (18న) జరగనున్న బీసీ బంద్‌కు నల్లబెల్లి మండల భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పూర్తి మద్దతు ప్రకటించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాలు పాటిస్తున్న బంద్‌కు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చినా, అమలు చేయడంలో విఫలమైంది. శాస్త్రీయ విధానాలు పాటించకుండా జారీ చేసిన ఆర్డినెన్సులు, జీవోలు, బిల్లులు కోర్టుల్లో నిలబెట్టుకోలేకపోయాయి. దీంతో బీసీలకు ప్రత్యక్షంగా అన్యాయం జరుగుతోంది. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ బీసీలను తమ రాజకీయప్రయోజనాలకోసంమాత్రమేఉపయోగించుకుంటున్నాయి. బీసీలకు రాజ్యాంగబద్ధంగా రాజకీయ, విద్య, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్లు కల్పించేవిధంగా పార్లమెంట్‌లో చట్టాలు చేయాలి. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత ఇవ్వాలని.సారంగపాణి తెలిపారు, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన బీసీ సంఘాల ప్రతినిధులు మద్దతు కోరిన నేపథ్యంలో రాష్ట్ర పార్టీ ఇప్పటికే ఆమోదం తెలిపింది. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్లబెల్లి మండలంలోని అందరూ బీఆర్ఎస్ శ్రేణులు రేపు జరిగే బంద్‌లో బీసీలకు అండగా నిలవాలని బానోతు సారంగపాణి పిలుపునిచ్చారు.

# రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాల గణపురం, అక్టోబర్, 17 (ప్రజాజ్యోతి):** మండలం మండలంలోని నవాబుపేట నెల్లుట్ల గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం నెల్లుట్ల గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరు అయిన కురుమ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లతో పాటు ఇతర ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389రూపాయలు, రెండవ గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపలనే జమ కానున్నాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొవాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మాలని కోరారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు 23వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుందని, సీజన్ కు 4నుండి 5వేల కోట్ల నష్టాన్ని భరిస్తూ కూడా రైతులకు పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. నవాబు పేట లోని కోదండ రామ ఆలయ అభివృద్ధికి 1.03,కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపంచినట్లు తెలిపారు వచ్చే శ్రీరామ నవమి నాటికీ పనులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సారి రాముల వారి కళ్యాణం నూతన కల్యాణ మండపంలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. నవాబ్ పేటలో మహిళలకు ఎంపీ నిధుల ద్వారా మహిళా మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లింగాల ఘనపూర్ మండల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ ద్వారా నీళ్లు తీసుకు రాగాలిగమని, గోదావరి జలాలతో నవాబ్ పేట రిజర్వాయర్ మొట్ట మొదటిసారి మత్తడి పోయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నెల్లుట్ల కురుమ కమ్యూనిటీ హాల్ కు మంజూరు అయిన 10లక్షల పనులు పూర్తి అయిన వెంటనే మరో 10లక్షలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. వీటికి తోడు కురుమ సంఘం సభ్యులు కూడా కొంత మొత్తాన్ని ఏర్పాటు చేసుకొని ఫంక్షన్ హాల్ మాదిరి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. అందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ ఐరన్ షాపు ను ప్రారంభించిన మంచాల ఎల్లయ్య

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 17:** జఫర్గడ్ మండల కేంద్రంలో కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ప్రశాంత్ కు చెందిన శ్రీ అనుకృప ఏజెన్సీస్ పెయింట్స్ సిమెంట్ మరియు ఐరన్ షాప్ ఓపెన్ నింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య భారతమ్మ వారితోపాటు షాప్ యజమాని ప్రశాంత్ వారి కుటుంబ సభ్యులు మరియు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సీపీఆర్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

## ఈఎంటీ సింగం రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** విద్యార్థులు సీపీ ఆర్ పై అవగాహన పెంపొందించుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) ప్రక్రియపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఈఎంటీ టెక్నీషియన్ సింగం రాజేందర్ అన్నారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్‌లో విద్యార్థులకు సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా సింగం రాజేందర్ మాట్లాడుతూ. ఆపద సమయంలో ఎవరైనా వ్యక్తి స్పృహ కోల్పోయి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడినప్పుడు సీపీఆర్ అత్యంత కీలకమైన చర్యగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ గుండె, ఊపిరితిత్తుల మధ్య రక్తప్రసరణను పునరుద్ధరించడంలో సహాయపడుతుందని, మెదడుకు రక్త సరఫరా కొనసాగేలా చేస్తుందని వివరించారు. ముఖ్యంగా ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ సంభవించిన సందర్భాల్లో సీపీఆర్ చేయడం ద్వారా వ్యక్తిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని ఆయన తెలిపారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించిన వెంటనే, అంబులెన్స్ చేరుకునే వరకు సీపీఆర్ చేయడం ద్వారా వ్యక్తి యొక్క ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని రాజేందర్ తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేసే సరైన విధానాన్ని విద్యార్థులకు వివరంగా తెలియజేసి, ఆచరణాత్మకంగా ప్రదర్శించి, విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సీపీఆర్‌ను సరైన సమయంలో, సరైన విధానంలో అమలు చేయడం వల్ల ప్రాణనష్టాన్ని నివారించవచ్చని, ఈ నైపుణ్యం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 108 పైలెట్ రషీద్, శ్రీ నారాయణ పాఠశాల కరస్పాండెంట్ శశిదరచారి ప్రిన్సిపల్ స్వప్న చారి ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలి

## జిల్లా మేనేజర్ రాజు నాయక్108అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** అత్యవసర సమయంలో ప్రజలకు అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా మేనేజర్ రాజు నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన గణపురం మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బందిని నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులు రాగానే సిబ్బంది త్వరగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఏంటి రాజేందర్ పైలట్ రషీద్ లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తరిగొప్పుల అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన ఇరుగు రవి (45) అనారోగ్యం చనిఫోవడం తో జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పింగిళి జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తరిగొప్పుల మండల నాయకులు చిలువేరు లింగం, జుమ్లాల్ నాయక్, చెన్నూరు సంజీవులు, అంకం రాజారాం, మాజీ సర్పంచులు ప్రభుదాస్, ఇరుమల్ల రాజయ్య, ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, మండలం సీనియర్ నాయకులు భూస యాదగిరి, పరుమాని కొమురయ్య, ఆవుల కనకయ్య, కత టోనీ, మూడవత్ భీమా, పొగాకుల రవి, మరిం కుమార్, బాపురాజు, సుధాకర్ గార్లు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ మాటలు రైతులు నమ్మడం లేదు

**- బిసి రిజర్వేషన్ల పేరుతో కొత్త నాటకం ఆడుతున్నారు**

**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్**



**వెంకటాపూర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**సిఎంరేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు,ఎమ్మెల్యేలు చెప్పే మాయమాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేరని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్ అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో జవహర్ లాల్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నూతన చట్టాలను తీసుకు వస్తుందని,రైతులకు మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగైందని,అయినా వారి రాజకీయ మనుగడను కాపాడుకునేందుకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా కాలం వెళ్లబుచ్చేందుకు ప్రయత్నిస్తుండడం సిగ్గుచేటు అన్నారు.గత సంవత్సరం సన్న ధాన్యానికి బోనస్ డబ్బులను ఇప్పటివరకు రైతుల ఖాతాలో వేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు సక్రమంగా చేస్తామంటూ తప్పుడు హామీలను ఇస్తున్న తీరు హాస్యాస్పదమన్నారు. పదవుల కోసం,అక్రమ సంపాదన కోసం నిత్యం మంత్రులు,ఎమ్మెల్యేలు నాయకులు గొడవలు పెట్టు కోవడంతోనే సరిపోతుందని అన్నారు.కాంగ్రెస్ పాలనతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని నాయకులు మాత్రం మాయ మాటలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు చీదరించుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోను, రాష్ట్రంలోను బిజెపి అధికారం లోకి వస్తుందని,ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు, రైతులు కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మరని తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులుగువ్వశరత్,తంగళ్ళపల్లి శ్రీధర్,సోనాసింగ్, రతన్,రాజు,విక్రమ్ తదితరులున్నారు.

## పగడాల పరామర్శ



**గీసుగొండ,అక్టోబర్17(ప్రజాజ్యోతి):**
15 డివిజన్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళిప్రసాద్‌రావుపరామర్శించిఆర్థిక సహాయం అందించారు.పోతరాజుపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి బప్పయ్య గొర్రెగుంట గ్రామంలో గంధ రాజయ్య కుటుంబాలను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదెల్ల ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు శివకుమార్,జిల్లా కోకన్వీనర్ బిల్లా రమేష్,కందుల రవి వర్మ శక్తి కేంద్రం ఇంచార్జ్ పిల్లల రవి గౌడ్ శివకోటి రాజకుమార్ అవినాష్ జల నాగరాజు కొట్టే ప్రశాంత్ అఖిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంలో టూరిస్ట్ పోలిసుల సేవలు ప్రారంభం




**వెంకటాపూర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**తెలంగాణ పర్యటక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక క్షేత్రాలలో రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకుల రక్షణ సహాయ కోసం 80 మంది టూరిస్ట్ పోలీసులను నియమించింది. అందులో భాగంగా మలుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ పర్యాటక క్షేత్రమైన రామప్ప దేవాలయానికి నలుగురు టూరిస్ట్ పోలీసులు,మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఆరుగురు పోలీసులను, మొత్తం జిల్లాకు పదిమంది పోలీసులను నియమించింది. శుక్రవారం రామప్ప దేవాలయానికి నియమించిన నలుగురు టూరిస్ట్ పోలీసులలో ముగ్గురు పోలీసులు విధులకు హాజరయ్యారు.

## నరకాసుర వధ వీక్షించిన తదుపరి దీపావళి నోములు నోముట శుభప్రదం

**- నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):**
నరకాసుర వధ తిలకించిన తర్వాతనే దీపావళి నోములు నోచుట శుభప్రదమని వేద బ్రాహ్మణులు తెలియజేసినందున వరంగల్ మహా నగర ప్రజలందరూ నరకాసుర వద ఉత్సవాన్ని వీక్షించి జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి కోరారు. శుక్రవారం ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవాల వివరాలను మరుపల్ల రవి వెల్లడించారు. రాష్ట్రంలోనే ఎక్కడా జరగని విధంగా ఈ నెల 19వ తేదీ ఆదివారం రోజున అత్యంత వైభవోపేతంగా ఉర్సు గుట్ట వద్ద గల కుడా మైదానంలో 58 అడుగుల ఎత్తైన నరకాసుర వధ ఉత్సవాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విగ్రహానికి శక్తివంతమైన బాణాసంచా అమర్చి మిరుమిట్లు గొలిపే వెలుగుల మధ్య ముఖ్య అతిథి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా దహనం చేయునట్లు తెలిపారు. మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణ, టెంటు, మైకు, కుర్చీలు, ఆర్ అండ్ బి శాఖ నుంచి బారికేడ్లను సమకూర్తున్నారని, శాంతి భద్రతల పరిరక్షణకు ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలమేరకు, ఏఎస్పి శుభం ప్రకాష్ పర్యవేక్షణలో స్థానిక మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయుచున్నారని పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఉర్సు ప్రతాప్ నగర్ నుండి శ్రీకృష్ణ సత్యభామ వేషధారణతో డప్పు చప్పులతో బయలుదేరి ప్రాంగణమునకు చేరుకుంటుంది. ఇట్టి నరకాసుర వద ఉత్సవాలకు ముఖ్య అతిథిగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద, కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, భద్రకాళి శేషు అయ్యగారు, డిసిపి రాయల ప్రభాకర్, ఏఎస్పి శుభం ప్రకాష్, ఆర్డిఓ, ఎంఆర్ఓ ఇక్బాల్ మరియు స్థానిక కార్పొరేటర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతం, అవునూరి రామ్మూర్తి, వనం మధు, దూడే బాల కొమురెల్లి, వనం కుమార్, శెట్టి మోహన్, అన్న కుమారస్వామి, టం టం నరసింహ, మాటేటి శ్యామ్, కుండే రాజు, ఆవునూరి ఐలేశం, సభ్యులు గౌడ రామ్, కొమ్ము రాజు, కాటం సతీష్, పొలం రంజిత్, ద్రౌపది సురేష్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ కోసం నేడు జరిగే బంద్ ను జయప్రదం చేయాలి

**-గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్**



**స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 17 ( ప్రజాజ్యోతి ) : -** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు శనివారం 18న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బీసీ సంఘాల ఐక్యవేదిక రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూ ల్ లో ఈ రిజర్వేషన్లు చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలని డిమాండ్ తో ఈ నెల18న రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చిందని, న్యాయబద్ధమైనఈబంద్ పిలుపు కు రాష్ట్రంలోని రాజకీయపార్టీలు ప్రజాసంఘాలు కుల సంఘాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు . కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ ని రాజ్యాగంలో లో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వ గానీ పట్టించుకోకవడం వల్ల నోటి కాడి ముద్దని లాగేస్తున్నట్టుగా బీసీ ప్రజలు నేడు భావిస్తున్నారని అన్నారు. నేడు18 న జరిగే బంద్ కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, సంఘాలు, సంస్థలు మేధావులు, యువకులు, విద్యార్థులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరుతున్నానని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ బంద్ కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

**గణపురం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:**
శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు గణపురం బి ఆర్ఎస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని కర్ణాకర్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లేరేషన్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం అమలు చేయలేదని, కేంద్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నారని కర్ణాకర్ రెడ్డి అన్నారు.ఎన్నికలలో కాంగ్రెస్ పెట్టిన మేనిఫెస్టో పేరుతో బీసీలను మోసం చేసిందని, బీసీ రిజర్వేషన్ కోసం రాష్ట్రస్థాయిలో బీసీ బందుకు మద్దతు తెలుపుతూ, న్యాయ పోరాటం చేస్తామని కర్ణాకర్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వం ఇంటింటి కులగణన సర్వేలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే గవర్నర్,రాష్ట్రపతి దగ్గరికి పంపిన బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని కర్ణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.బీసీల పట్ల నిజమైన ప్రేమ బిఆర్ఎస్ పార్టీ మాత్రమే ఉందన్నారు. బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం జరిగే సంపూర్ణ మద్దతుకు కర్ణాకర్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు.

# 69వ ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ ఖోఖో క్రీడలు

**-ముఖ్యఅతిథిగ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** 69వ ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ 69 వ ఎ జి ఎఫ్ క్రీడల్లో క్రీడాకారులు తమ తమ జోన్లలో జరిగిన కబడ్డీ, ఖో,ఖో క్రీడల్లో అండర్ 14 అండర్ 17 విభాగాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిజిల్లాస్థాయిలోపాల్గొనడం జరిగింది. ఈ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలకు ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడలు జిల్లా యువజన క్రీడా అధికారి చిర్ర రఘు పర్యవేక్షణలో 69వ ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ క్రీడలు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లావుడ్య జైపాల్ ఆధ్వర్యంలో కబడ్డీ,ఖో,ఖో క్రీడలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించి క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ క్రీడలలో గణపురం మండల జోన్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలో ఖోఖోఅండర్-14 బాలికలు ద్వితీయ బహుమతి, అండర్-14 బాలురు ద్వితీయ బహుమతి, అండర్ 17 బాలురు ద్వితీయ బహుమతి, కబడ్డీ అండర్-14 బాలికలు మొదటి బహుమతి కబడ్డీ అండర్- 17 బాలురు ద్వితీయ బహుమతిసాధించడం జరిగింది. ఈ క్రీడల లో మండల కన్వీనర్లు, జోనల్ కన్వీనర్లు పాల్గొన్నారు. గణపురం మండల జోన్ బహుమతులు సాధించినందుకుపిఈటి, పీడీలనులను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది.

# కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తాం

**-అభివృద్ధి కోసంరూ 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు**

**-ఆలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం -జిల్లాకే తలమానికంగా కోటగుళ్ల ను నిలుపుతాం**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి సందర్శన**







**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి కోట గుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూగణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ సముదాయంపునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తెచ్చి భావితరాలకు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈగుడిల అభివృద్ధికి 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ఇంకా 25 కోట్లు అవసరం ఉన్నాయని డిపిఆర్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామన్నారు.నియోజకవర్గంలోని పాండవుల గుట్టలు, గొడవటంచ, బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రాలు, మైలారం గుట్టలకు నిధులు మంజూరు చేయించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధి చేస్తామన్నారు. కోటగుళ్ల సందర్శన అనంతరం మండల కేంద్రంలో రెడ్డి గుడిని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. త్వరితగతిన రెడ్డి గుడి సర్వే పూర్తి చేసినివేదికసమర్పించాలనిఎమ్మెల్యేఅధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి లు ఇన్చార్జ్ నర్సింగ్ నాయక్ , నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# రేపటి బిసి సంఘాల బంద్ ను విజయవంతం చేయండి

**నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్**




**నర్సంపేట/ప్రజాజ్యోతి:** బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపటి బంధు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మద్దతుగా పాల్గొంటుంది. గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో బీసీలను విద్యాలో మరియు రాజకీయపరంగా అణిచివేస్తూ,బీసీలను రాజకీయంగా వాడుకొని కాంగ్రెస్ పార్టీ కాలం గడుపుకుంటూ వచ్చింది. బీసీ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ వచ్చేవరకు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు,నాడు మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ ఉద్యమం మాదిరిగానే, బీసీ రిజర్వేషన్ బిల్లును ఢిల్లీ దాకా తీసుకెళ్లి రిజర్వేషన్ బిల్లును సాధించుకోవాలి,బిసి విద్యార్థులతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాటకాలు ఇక బీసీల ముందు చెల్లవు, ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు విద్యాసంస్థలు ఈ యొక్క బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి రెడ్డిగుడిని సందర్శించిన

**-ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** గణపురం మండల కేంద్రం లో శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయాన్ని సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు ఆలయ అభివృద్ధి కోసం మాకు ఇచ్చిన మాట ప్రకారం ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ డైరెక్టర్ రెడ్డి గుడి ఆలయ రుణ ప్రతిష్టకు రావడం జరిగింది అదేవిధంగా గౌరవ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు గణపురం ఎమ్మార్వో ని పిలిచి రెడ్డి గుడి దేవాలయానికి సర్వే ప్రకారం ఇంత ల్యాండ్ ఉంది మాకు తెలుపాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది.ఎమ్మార్వో రేపు సాయంత్రం లోపు సర్వే పూర్తిచేసి డేటా అందిస్తానని ఎమ్మార్వో తెలిపారు ఇట్టి కార్యక్రమానికి గణపురం కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెల్పూర్ లో విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** 18వతారీకు శనివారం రోజున 33/11కేవీ చెల్పూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమత్తులు జరుగుతున్నాయి,కావున అట్టి సబ్ స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ తెలిపారు.

# బిసి బంద్ కు సహకరించాలి

**-బీసీ ఐక్య కులాల వేదిక నాయకుల పిలుపు**



**సంగెం,అక్టోబర్17(ప్రజాజ్యోతి):** బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేడు శనివారం తలపెట్టిన బంద్ కు మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని బీసీ ఐక్య కులాల వేదిక నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో బీసీ ఐక్య కులాల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో పాల్గొని బంద్ ను పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కోడూరు వెంకటెట్ గౌడ్,మునుకుంట్ల మోహన్,మునుకుంట్ల కోటేశ్వర్,గుల్లపల్లి ఉమేందర్ గౌడ్,గజ్జల శ్రీనివాస్ పటేల్,మాదినేని బాబురావు పటేల్,పులి సాంబయ్య గౌడ్,ఆగపాటి అశోక్ గౌడ్,కోతి సాంబయ్య గౌడ్,తో పాటు తదితరులు ఉన్నారు.

# అంతరాష్ట్ర వంతెన వద్ద పోలీసుల తనిఖీలు

**కాళేశ్వరం. అక్టోబర్ 17.(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద అంతరాష్ట్ర వంతెనపై కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. అంతరాష్ట్ర వంతెన మీదుగా వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. చాలాన్లు ఉన్న వాహనాలతోపాటు, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు లను పరిశీలించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ఉండాలని డిఎస్పి సూర్యనారాయణ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వాహనాల తనిఖీ లో కాళేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి. రెండవ ఎస్ ఐ కే భగవత్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ సాధనకై రేపు జరిగే రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి

**నర్సంపేట/ప్రజాజ్యోతి:**
నర్సంపేట సిపిఎం ఆఫీసులో సిపిఎం మండల కార్యదర్శి కోరబోయిన కుమార స్వామి అధ్యక్షతన సిపిఎం, సీపీఐ, కాంగ్రెస్, బీసీ సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తెలంగాన రాష్ట్ర ప్రభుత్వము తీసుకువచ్చిన 42%రిజర్వేషన్ సాధన కోసం రేపు జరిగే బంద్ లో ప్రజలు వ్యాపార వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీ లకు తీసుకువచ్చిన42%రిజర్వేషన్చట్టాన్ని రాష్ట్రపతి ఆమోదించకుండ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతూ బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటలకు అన్యాయం చేస్తుందని, ఈ బన్దు ద్వారా బిజెపి కి బుద్ధి చెప్పాలని అన్నారు. సమావేశం లో పాల్గొన్న బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ధ్యగల శ్రీనివాస్ మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా బీసీ లు ఏకమై 42%రిజర్వేషన్లు సాధించుకోవాలని,రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బిజెపి కపటనీతిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో, కాంగ్రెస్ పార్టీ




నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్, కుమార్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు చింతకింది కుమార స్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జి రాజు,సిపిఎం నాయకులు బాలకృష్ణ, పాత్కుల సుధాకర్, జినుకల సుదర్శన్,నర్శిహారములు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల సాధన కోసం 18న బిసి బంద్ విజయవంతం చేయాలి

## గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17 :**
బీసీ జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని రేపాక రాజేందర్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఎసి బంద్ తలపెట్టిందని



భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జేఏసీ బందుకు మద్దతు తెలపాలన్నారు. . అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# భూభారతి ద్వారా సాదా బైనామ సమస్యలు పరిష్కారం అయ్యేనా

## -ధరణి అమలుతో కాస్తు కాలం తీసివేయడం వలన టైటిల్ ని కోల్పోయిన అసలు హక్కురైతులు

**చెన్నారావుపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా తీసుకునే నిర్ణయాల పట్ల అధికంగా ఇబ్బందులకు గురి అయ్యేది సామాన్య రైతులేనా..! ఏ ప్రభుత్వంలోనైనా సామాన్య రైతులకు తప్పవు తిప్పలు అన్నట్టుంది. ధరణి అమలుతో భూ రికార్డు పహానిలో కాస్తు కాలం తీసివేయడంతో కాస్తు కాలంలోని హక్కుదారుల భూమి పాత పట్టాదారుల పేరుపై పట్టాకాలం టైటిల్లోకి రావడం జరిగింది.కాస్తు కాలం తీసివేసేటప్పుడు కాస్తు కాలంలో ఉన్న రైతుల యొక్క హక్కు రికార్డును పట్టకాలంలో ఎందుకు నమోదు చేయలేకపోయింది ప్రభుత్వం.?ముందు చూపులేని ప్రభుత్వ నిర్ణయాలతో సామాన్య రైతులు భూకబ్జా అక్రమార్కులతో పోరాడే శక్తి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.... రెవెన్యూ రికార్డు ప్రకారం ధరణి అమలు కాకముందు పహానిలో పట్టాదారుల కాలం కాస్తు కాలం రికార్డ్స్ ఉండేవి భూ హక్కు రికార్డును పొందిన కాస్తు కాలంలోని రైతులు సుమారుగా 30,40 సంవత్సరాల నుండి భూములపై సాగు చేసుకుని వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.గత తెలంగాణ ప్రభుత్వం 2020 సంవత్సరంలో ధరణిని అమల్లోకి తీసుకువచ్చి కాస్తు కాలం



తీసివేసి పట్టాదారుకాలం ఒక్కటే పెట్టడం జరిగింది. పట్టాదారు కాలం తేవడం వలన కాస్తు కాలంలోని అసలు హక్కుదారులైన రైతులు వారి పేరుపై ఉన్న టైటిల్ రికార్డును కోల్పోవడం జరిగింది. అసలు హక్కుదారులైన సామాన్య రైతులు ఎలాంటి ఆధారాలు లేకుండా పోయారు. ఇప్పుడు భూ భారతి లో సాదా బైనామ దరఖాస్తులు చాలామంది రైతులు చేసుకున్నారు. తీసివేయబడిన కాస్తు కాలంలోని రైతులకు హక్కు కల్పించడం కోసం పాత పట్టాదారుల అంగీకరం అవసరమా.? పాత పట్టాదారులు భూభారతిలోని లొసుగులను అడ్డం పెట్టుకొని పోలీసులను రెవెన్యూ అధికారులను రాజకీయ వ్యక్తులను అడ్డం పెట్టుకొని సామాన్య రైతులకు న్యాయం జరగకుండా చేస్తున్నారా.? సాదా బైనామాలో సామాన్య రైతులకు న్యాయం జరగాలంటే కాస్తు కాలంలోని రైతులు కొందరు వారు భూమిని వేరే వ్యక్తులకు అమ్ముకుంటే కాస్తు కాలంలోని రైతుల అంగీకారంతో పట్టా చేయాలనీ లేదంటే కాస్తు కాలంలోని రైతులు వారి భూమిని అమ్ముకోకపోతే కాస్తు కాలంలోని వారి భూమిని వారి పేరుపై పట్టా చేయాలని కాస్తు కాలంలోని రైతులు కోరడం జరుగుతుంది. వేచి చూడాల్సిందే సాదా బైనామా దరఖాస్తులతో సామాన్య రైతులకు న్యాయం జరిగేనా.

# ఎంజీఎం హైస్కూల్లో వైభవంగా ముందస్తు దీపావళి సంబురాలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందే పండుగల్లో దీపావళి ఒకటి. కులం, మతం, జాతి విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే క్రమంలో భాగంగా మట్టి ప్రమిదలతో దీపాలు వెలిగించి పాఠశాల ఆవరణమంతా దేదీప్యమానలంకరణగా మార్చి, లక్ష్మీదేవి పూజ చేసి విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం లోకకంతకుడైన నరకాసురుని అధర్మ కృత్యాలను అరికట్టడానికి




ఆనాడు సత్యభామ సంహరించిన మాదిరి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసుర వధ నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ దీపావళి అంటే "దీపాల వరుస" అని,చీకటిని పారద్రోలి అజ్ఞాన అంధకారాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేయడమని, దీపం దైవ స్వరూపమని, ప్రతి వ్యక్తి తన జీవితంలో సత్ప్రవర్తన అనే దీపాన్ని వెలిగించాలని తెలియజేసి, స్వీట్ల పంపిణీ తో పాటు, టపాసులు పేల్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జయముఖి లో ముగిసిన రెండు రోజుల హ్యాకథాన్ ప్రోగ్రాం




**చెన్నారావుపేట అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి):**
జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం రెండు రోజుల కార్యక్రమని స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి అక్షయ్ కుమార్ కోతురి, ప్రోగ్రామ్ మేనేజర్ - మేనేజర్ - అకాడమిక్ రిలేషన్స్, స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రధాన అతిథ్యులుగా విచ్చేశారు.ఈ హ్యాకథాన్‌లో విద్యార్థులు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రాజెక్టులపై తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం, పరిశ్రమ అవసరాలకు తగిన ఆవిష్కరణాత్మక పరిష్కారాలను కనుగొనడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా శ్రీ అక్షయ్ కుమార్ కోతురి విద్యార్థులను ఉత్సాహపరిచారు మరియు భవిష్యత్తులో సాంకేతిక రంగంలో ఎదగడానికి ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు.పాల్గొన్న విద్యార్థుల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు బహుమతి సర్టిఫికెట్ ని అక్షయ్ కుమార్ అందజేశారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి , వైస్ ప్రిన్సిపాల్ డా శ్రీనివాస్ రావు, విభాగాధిపతులు డా.జోస్ మేరీ, డా గౌతమి, డా వరుణ్ కుమార్ , డా రామకృష్ణ రెడ్డి అధ్యాపకులు మరియు 215 విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ సైదులు పాషా

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ సైదులు పాషా ఎన్నికయ్యారు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆల్ ఇండియా పసుమాంబ దళిత్ ముస్లిం ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఫకీర్ జాంగిర్ భాష ఈ ఎన్నికను శుక్రవారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు చారి ఎమ్మార్పీఎస్ నాయకులు జడ్చర్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ యాదయ్య లు పాల్గొన్నారు.



# నూతన ఎంఈఓ ను కలిసిన ట్రస్మ జిల్లా నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:**
గణపురం మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి అఫ్రోజ్ అహ్మద్ ను శుక్రవారం విద్యా వనరుల కేంద్రంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి గ్యాందరి సతీష్, ఎంజీఎం పాఠశాల చెల్పూర్, ప్రొబెల్ పాఠశాల నుండి పబ్బా శంకర్ గౌడ్,నారాయణ స్కూల్ నుండి శశిధర చారి లు పాల్గొన్నారు.



# జస్టిస్ గవాయిపై దాడి అమానుషం

**- దాడికి ప్రయత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి**

**- ఏమార్పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**సంగెం,అక్టోబర్17(ప్రజాజ్యోతి) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడి ఆధిపత్య కులాల అనాగరిక చర్య అని ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కల్లపెల్లి ప్రణయ్ మాదిగ అన్నారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ఏమార్పిఎస్ సంగెం మండల అధ్యక్షుడు దామేరా కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం సీజేఐ పై దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రాజుకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కల్లపల్లి ప్రణయ్ మాదిగ మాట్లాడుతూ..అక్టోబర్ 7న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడడం అనాగరిక చర్య అని,ఈ దాడి ప్రజాస్వామిక,రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉందని అన్నారు.ఈ చర్య సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని,దళిత,పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు.దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్కావడంకొన్నిఆధిపత్యశక్తులుజీర్ణించుకోలేకపోతున్నాయని, అందుకే అహంకారపూరితమైన దాడికి తెగ పడ్డారని



తెలిపారు.దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,అలాగే దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వాళ్లకు కూడా శిక్షలు పడేలా అనుభవం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించి సమగ్రమైన దర్యాప్తును జరిపించాలని అన్నారు.ఇలాంటి సంఘటనలు ఉన్నత న్యాయస్థానాల్లో పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోడూరు రాజు మాదిగ,మెట్టుపల్లి ఏలియా,కొలకలూరిరాజు,మామిడాలఅభిలాష్,చిత్రబాబు,జీవన్, అంజలి,శివ,ధన్యంనవీన్,చిన్నజీవన్,సాయి విశాల్, పాల్గొన్నారు.

# నేటి బీసీ బందును విజయవంతం చేయాలి

**-బంద్ సక్సెస్ కు అందరూ సహకరించాలి**

**బిసి జేసిసి పిలుపు**





**సంగెం,అక్టోబర్17(ప్రజాజ్యోతి):**నేడు నిర్వహించనున్న బీసీ బందుకు మండలంలోని విద్యాసంస్థలు వాణిజ్య సంస్థలు పెట్రోల్ బంకులు హోటల్లు బస్సులు ఆటోలు తదితర సంస్థలు స్వచ్ఛందంగా బందులో భాగస్వాములు కావాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ..రిజర్వేషన్ల కోసం చేసే పోరాటాలను రాజ్యాధికార పోరాటాలను మినీతం చేసి సరికొత్త ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం బీసీ సమాజం గుర్తించాలని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీ రిజర్వేషన్లకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై ఆ పార్టీ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కందగట్ల నరహరి,మునుకుంట్ల మోహన్,మునుకుంట్ల కోటేశ్వర్,ఆగపాటి రాజు,రామకృష్ణ,కాగితాల జగన్నాధచారి,జున్న దేవేందర్,నల్లతీగలరవి,రావులకిరణ్,కోడూరిసంపత్,రాజుకుమార్,పులిపాటి మధుసూదన్,పులి రాజశేఖర్,చిట్టిమల్ల విజయ్,వాసం నరేష్,నూర విరస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**నర్సంపేట/ప్రజాజ్యోతి:** ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి, కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు.కేజీబీవీ లో విద్యార్థుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన తలుపులు,ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మత్తులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. కోతులు వస్తున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కోతులు రాకుండా వెంటనే మెష్ ఏర్పాటు చేయాలని డీఈ ను ఆదేశించారు.వారంలో ఒకరోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ దేగా నిర్ణయించి ఆరోజు పిల్లలతో అదే భాష రోజు మొత్తం మాట్లాడించాలని, దీనితో వారి వకాబులరీ పెరుగుతుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి పట్టణ సామర్థ్యాన్ని తెలుసుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమన్నా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వేయాలన్నారు.క్రీడల కొరకు వాలీబాల్ బాస్కెట్బాల్, ఖో ఖో కోర్టులు కావాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ రమేష్, డీఈడబ్ల్యూఐడిసి డిఈ అశోక్, జి ఈ సి ఓ ఫ్లోరెన్స్, ఎం ఈ ఓ శ్రీదేవి స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 18న రాష్ట్ర బంద్ను విజయవంతం చేయాలి

**బీసీ సంఘాల జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఈ నెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల జేఏసీ జిల్లా కో-కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ పిలుపునిచ్చారు. జిల్లా బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సన్నాహకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను న్యాయస్థానం నిలిపివేయడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం బీసీ సామాజిక వర్గాల ఆకాంక్షలకు విరుద్ధమని, రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి ఎదురవుతున్న సవాళ్లను సంఘటిత పోరాటంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ సంఘాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలు ఈ బంద్కు సహకరించాలని మల్లికార్జున్ కోరారు. రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని, ఈ బంద్ను విజయవంతం చేయడం ద్వారా బీసీల హక్కులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో మండల జేఏసీ చైర్మన్ గా బత్తిని శివశంకర్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గా పెంచాల రవీందర్, కో చైర్మన్లుగా కందుకూరి బ్రహ్మచారి, గొర్రె రవి యాదవ్, ఉల్లంగుల రాజు, మార్క కుమార్ గౌడ్, ఎర్రగొల్ల రాజు యదవ్, మామిడి రమేష్, కాంబత్తుల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ వర్కింగ్ చైర్మన్ గట్ల రాజన్న, మహిళా చైర్మన్ మేకల రజిత, మహిళా వర్కింగ్ చైర్మన్ జంబోజు పద్మావతి, కో చైర్మన్ తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 21న దీపావళి జరుపుకోవాలి

**దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 17:** ఈనెల 21న దీపావళి పండుగ జరుపుకోవాలని గణపురం శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సౌరమాన శాస్త్ర ప్రకారం



ఈనెల 20 సోమవారం నరక చతుర్దశి భోగి పండుగ, 21 మంగళవారం కేదారేశ్వర వ్రతం దీపావళి పండుగ తెల్లవారి బుధవారం 22న నోములు కేదారేశ్వర స్వామిని ఎత్తుకునే కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన రాయపర్తి గురుకుల విద్యార్థులు

**అభినందించిన ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం**



**రాయపర్తి అక్టోబర్ 17 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు ఓ సిటీలో నిర్వహించిన 69వ (ఎస్ జి ఎఫ్ )ఫెడరేషన్ అండర్ 19 వాలీబాల్ క్రీడలలో జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు అని ప్రిన్సిపాల్ తెలిపారు.జూనియర్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ ఎం. ఎల్ టిచదువుతున్న చందన, ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న సిరి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## బిసి బంద్‌కు తెలంగాణ ప్రజాసేన సంపూర్ణ మద్దతు

**ములుగు అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**
తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం నేడు



జరగనున్న బీసీ బంద్‌కు ప్రజాసేన సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలు ఐదు శాతం జనాభా ఉన్న ఓసీలు, 17 శాతం ఉన్న ఎస్సీలు,9 శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నా, 52 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 42 శాతం కోటా ఉండడమే అన్యాయమని అన్నారు.కనీసం 42 శాతం రిజర్వేషన్లు అయిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు రేపు జరిగే బంద్‌లో ప్రజాసేన సంపూర్ణ మద్దతిస్తుందని, ప్రజా సంఘాలు అన్ని పాల్గొని విస్తృతంగా విజయవంతం చేయాలని ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ పిలుపునిచ్చారు.

## రోడ్డుపై పార్కు చేసినబైకును దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**రాయపర్తి అక్టోబర్ 17 ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లారాయపర్తి మండలం



వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పక్కన గల జగన్నాథ పెల్లి క్రాస్ రోడ్డు వద్ద పార్కు చేసియున్న బైకును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.బాధితులు సంధి వంశీధర్ రెడ్డి కథనం ప్రకారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మైలారం గ్రామం పక్కన గల జగన్నాథ్ పల్లి క్రాస్ రోడ్ రహదారి పక్కన తన భార్యపేరు పై రిజిస్ట్రేషన్ కలిగి యున్న యూనికార్న్ బైక్‌టి ఎస్( 24సి 5027) జి ఈ ఏ న్ వై జి ఆర్ ఏ వై మేటాలిక్ పై మైలారం నుండి జగన్నాథ రోడ్ వద్ద. గల కిరాణా షాపు ముందు పార్కు చేసి నా వ్యక్తిగత పనులను ముగించుకొని వచ్చి చూసేసరికినా భార్య సంధి ప్రేమలత పేరుపై రిజిస్టర్ అయివున్న బండి దొంగతనం జరిగింది. దీంతో సమీపంలో గల సిసి కెమెరాల పుటేజీను పరిశీలించగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వేరే బైక్ పై వచ్చి నా బండిని దొంగిలించి తొర్రూర్ వైపు వెళ్లినట్లుగా కెమెరాల్లో నమోదు అయింది అని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

# గుండెపోటు మరణాలపై విద్యార్థులకు అవగాహన

**- సిపిఆర్ చేస్తే ప్రాణాలు నిలిచే అవకాశం ఉంటుంది - మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టర్ భాస్కర్**



**వెంకటాపురం,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**
గుండెపోటుకు గురైన సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణం పోకుండా కాపాడే అవకాశం ఉంటుందని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత శిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్ అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,విద్యార్థులకు,ఉపాధ్యాయులకు సిపిఆర్ పై అవగాహనకల్పించారు.ఈసందర్భంగాడాక్టర్ ూట్లాడుతూ..మనిషి ఆహారపు అలవాట్లలో అనేక మార్పులు రావడం వల్ల వయసుతో సంబంధంలేకుండాచాలామంది గుండెపోటుతో చనిపోతున్నారని అన్నారు.గుండెపోటు వచ్చిన సమయంలో వారికి సిపిఆర్ అనేది కీలక పాత్ర పోషిస్తుందని,ఈ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని అన్నారు.గుండె ఆగిపోవడం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నప్పుడు సిపిఆర్ చేపడితే రక్త ప్రసరణ జరిగి ప్రాణాలు నిలవచ్చని తెలిపారు.ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు అధికమయ్యాయని దీనిపై అందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల లెక్చరర్స్,పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థిని ద్యార్థులు,హెచ్ఈఓ కోటిరెడ్డి,స్టాఫ్ నర్స్ స్వప్న,హెల్త్ అసిస్టెంట్ రాఘవులు,ఏఎన్ఎం భారతమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన వాడబలిజ సేవా సంఘం



**వెంకటాపురం,అక్టోబర్ 17 ప్రజా జ్యోతి :**
బీసీలకు 42 %శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్ అన్నారు.శనివారం జరిగే బందులో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రిజర్వేషన్లలో బీసీ కులాల జాబితాలో నెంబర్ మూడులో వాడబలిజ కులస్తులుగా అత్యధిక జనాభా కలిగి ఉన్నామని తెలిపారు.42%శాతం రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను స్థానిక సంస్థల్లో,చట్ట సభల్లో అమలు చేయించుకోవడానికి ప్రస్తుతం జరుగుతున్న రిజర్వేషన్ల ఉద్యమంలో పోరాడవలసి ఉంటుందని,అనంతరం మనకు రావాల్సిన వాటామనకువచ్చేంతవరకు పోరాడ సాధించుకుందామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిమండల కేంద్రంలో విద్యాలయాలు,ప్రభుత్వ కార్యాలయాలు,వాణిజ్య వ్యాపార సంస్థలు,బస్సులు,లారీలు,ఇతర ఏ వాహనాలు రోడ్లపై తిరగకుండా సంపూర్ణ మద్దతుకు సహకరించాలని,ఆయా ప్రాంతాల్లో ఉన్న ఇతర బీసీ కులాల ప్రజలను కలుపుకొని బంద్ ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు



**వెంకటాపురం,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**
అడవులను పెంచడం వల్ల మానవాళికి ఆయుషు పెరుగుతుందని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు చెట్లను నరకొద్దని ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా స్మగ్లర్లు అటవీ అధికారులకు కళ్ళుగప్పి ఏదేచ్ఛగా విలువైన చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు.ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ డివిజన్ ఎదిర సెక్షన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున ట్రాక్టర్ పై అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్న స్మగ్లర్లను నమ్మదగిన సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవంశీ ఎదిర సెక్షన్ అధికారులను,సిబ్బందిని అప్రమత్తం చేసి కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద అడవి నుంచి బయలుదేరిన ట్రాక్టర్ ను పట్టుకున్నారు.ఆకస్మిక దాడితో కలప దొంగలు అడవుల్లోకి పరారయ్యారు.ట్రాక్టర్ ను కలపతో సహా వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు.ఈ ఘటనపైఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవంశీ మాట్లాడుతూ..కలపను స్వాధీనం చేసుకొని కేసు నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని తెలిపారు.ఈ దాడిలో ఎదిర సెక్షన్ ఆఫీసర్ జై సింగ్,బీట్ ఆఫీసర్లు వసంత్,చంద్రహాసన్,బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన తరిగొప్పుల యువతీ

**చింతల ప్రసన్న**




**తారీగొప్పుల అక్టోబర్ 17 ప్రజాజ్యోతిః**
తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన తరిగొప్పుల నివాసి చింతల కుమార్ ప్రేమలతల చిన్న కుమార్తె ప్రసన్న అటు పాఠశాలలో పాఠశాలలో చదువు కొనసాగిస్తూనే యువ బ్లాక్ బెల్టు 2 డాన్ యాటెలీ విక్రాంత్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ తీసుకొని స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ములుగు జిల్లా లో జరిగిన 52కేజీ కరాటే కుమితే లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రానికి సెలెక్ట్ కావడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ఈ సందర్భంగా ప్రసన్న కు అభినందనలు తెలియజేసారు. రానున్న రోజుల్లోయాటెలీ విక్రాంత్ ఆధ్వర్యంలో ఎక్కువ మంది బాలికలు రానించాలి కోరారు.

# డా.లెక్కల సాయి ప్రసన్న జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం




**హసన్‌పర్తి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** లెక్కల పూర్ణచందర్ ఆధ్వర్యంలో భీమారం లార్డ్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీ ఫెర్టిలైజర్స్ ప్రొపరేటర్ లెక్కల దివ్య-పూర్ణచందర్ దంపతుల పుత్రిక డా. లెక్కల సాయి ప్రసన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధులు సాయి ప్రసన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమెకు దీర్ఘాయుష్షు కలగాలని ఆశీర్వదించారు. సమాజానికి సేవ చేయడం అత్యంత గొప్ప పుణ్యకార్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీ కుమార్, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ సంగాల విక్టరీ బాబు, నాయకులు నాయకపు శ్రీనివాస్, గుంజే సాయి కుమార్, సంగాల ఉదయ్ కుమార్, సంగెనబోయిన గురు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో చల్లా జ్యోతి




**పరకాల, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):** పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సారంగపాణి - రమ దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేసిన కోరుట్ల

# నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



**కోరుట్ల,అక్టోబర్ 17 ప్రజాజ్యోతి** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంటు సభ్యులు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, లతో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు పక్రుద్దీన్, రామ్ కేతువురి వెంకటేష్ ,ఎంఏ బాసిత్, నియోజకవర్గంలోని సుమారు 800 మంది నాయకులు కార్యకర్తలతో దరఖాస్తును అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేసినట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ,ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, లకు పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముస్తాబాద్‌లో బీసీల ఐక్యత ప్రదర్శన

### బీసీ42% రిజర్వేషన్ల సాధన

**ముస్తాబాద్: అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** బీసీ 42% రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రేపు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలని కోరుతూ శుక్రవారం నాడు ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లోని వివేకానంద విగ్రహం దగ్గర బిసి నాయకులు ఐక్యత ప్రదర్శన చేయడం జరిగింది అని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోరకు ఈరోజు బిసి సంఘాలన్ని ఒక్కతాటిపైకి వచ్చాయని గ్రామీణ స్థాయిలో బీసీ కుల సంఘాలు, బిసి నాయకులు, బిసి ప్రజలు ఒక్కతాటిపైకి వచ్చి మన హక్కుల కొరకు పోరాడే మంచి తరుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కొండ యాదగిరి గౌడ్, జాతీయ బిసి సంఘం యువజన కార్యదర్శి ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, జేఏసీ నాయకులు గీస భిక్షపతి, పారిపెల్లి శ్రీనివాస్, తోట ధర్మేందర్, పల్లె సత్యం, యాగండ్ల మల్లేష్, గీస శంకర్, బీసీ సంఘాల మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, పుల్లూరి శ్రీనివాస్ వివిధ సంఘాల అధ్యక్షులు పిట్ల విట్టల్, రాంగోపాల్, పుల్లూరి రవి, కొమురయ్య పూస బాలయ్య స్వామి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయం ప్రారంభం

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 17,ప్రజాజ్యోతి:** కరీంనగర్ స్పెషల్ బ్రాంచ్ పోలీసు నూతన కార్యాలయాన్ని శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు,ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు, స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకట రమణ,ఏసీపీలు శ్రీనివాస్,వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, యాదగిరి స్వామి, వాసాల సతీష్,శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మన కోసం జరిగే పోరాటంలో మనం కచ్చితంగా పాల్గొనాలి

- అన్ని పార్టీలలో ఉన్న బీసీలు ఈ బంద్ లో భాగస్వాములు అవ్వాలి
- ముందు మనం అడుగువేస్తేనే అన్ని వర్గాల మద్దతు లభిస్తుంది.
- మరో తెలంగాణ పోరాటం అవ్వాలి
- జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాగాండ్ల రమేష్ గౌడ్ పిలుపు



**కోరుట్ల అక్టోబర్ 17 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ రేపు జరుగబోయే బీసీ 42% రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బంద్ లో తప్పనిసరిగా భాగస్వాములు కావాలి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బీసీ అధ్యక్షులు యాగాండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ బంద్ మన భవిష్యత్తు కోసం, మన హక్కుల కోసం జరుగుతున్న పోరాటం. మనకు న్యాయం జరగాలంటే ముందు మనం ముందుకు రావాలి. మన కోసం జరుగుతున్న ఈ మహా పోరాటంలో మనం పాల్గొనక పోతే మన హక్కులను మరెవరు కాపాడగలరు?మన బలం మన ఐక్యతలో ఉంది. బీసీలందరం ఏకతాటిపైకి వస్తేనే ప్రభుత్వం, అన్ని వర్గాల నాయకులు మన డిమాండ్ ను గౌరవిస్తారు.రేపటి బంద్ లో ప్రతి బీసీ సోదరుడు, సోదరి, యువకుడు, విద్యార్థి, కార్యకర్త ఎవరి అయినా తమ వంతు పాత్రను నిర్వర్తించాలి.ఇది కేవలం రాజకీయ పోరాటం కాదు ఇది సమాజ న్యాయం కోసం బీసీ సమాజం చేస్తున్న చరిత్రాత్మక ఉద్యమం!మన ఐక్యతతోనే 42% రిజర్వేషన్లు వాస్తవం అవుతాయి అని పేర్కొన్నారు

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 18)**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ తల్లి దేవత ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే చింతకుంట విజయర మణారావు శుక్రవారం రోజున ప్రారంభించారు, ఆయన్ను ముదిరాజ్ కులస్తులు తదితరులు శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ న వే న సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ బంగారు రమేష్ రానవేన శ్రీనివాస్ జిన్నా రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు